ChimataMusic.com

## శంకరా.. నాద శరీరాపరా..

**చిత్రం: శంకరాభరణం (1980)**

**పాడినవారు: S P బాలు**

**గీత రచయిత: వేటూరి**

**సంగీతం: K V మహదేవన్**

---

**పల్లవి:**

శంకరా.. నాదశరీరాపరా..

వేద విహారా హరా.. జీవేశ్వరా!!

శంకరా.. నాద శరీరాపరా..

వేద విహారా హరా.. జీవేశ్వరా!!

శంకరా..

**చరణం 1:**

ప్రాణము నీవని.. గానమె నీదని..

ప్రాణమే గానమనీ..

మౌన విచక్షణ.. గాన విలక్షణ..

రాగమే యోగమని!!

ప్రాణము నీవని.. గానమె నీదని..

ప్రాణమే గానమనీ..

మౌన విచక్షణ.. గాన విలక్షణ..

రాగమే యోగమని!!

నాదోపాసన చేసినవాడను నీవాడను నేనైతే..

నాదోపాసన చేసినవాడను నీవాడను నేనైతే..

దిక్కరీంద్ర జిత హిమ గిరీంద్ర సిత కందరా నీలకంధరా..

క్షుద్రులెరుగని రుద్రవీణ నిర్ణిద్ర గానమిది అవధరించరా.. విని తరించరా!!

శంకరా.. నాద శరీరాపరా..

వేద విహారా హరా.. జీవేశ్వరా!!

శంకరా.. ఆ అ ఆ..

## చరణం 2:

మెరిసే మెరుపులు మురిసే పెదవుల చిరు చిరు నవ్వులు కాబోలు..

ఉరిమే ఉరుములు సరి సరి నటనల సిరి సిరి మువ్వలు కాబోలు..

మెరిసే మెరుపులు మురిసే పెదవుల చిరు చిరు నవ్వులు కాబోలు..

ఉరిమే ఉరుములు సరి సరి నటనల సిరి సిరి మువ్వలు కాబోలు!!

పరవశాన శిరసూగంగ.. ధరకు జారెనా శివగంగ??

పరవశాన శిరసూగంగ.. ధరకు జారెనా శివగంగ??

నా గానలహరి నువు మునుగంగ.. ఆనందవృష్టి నే తడవంగా!!

**ఆ అ ఆ అ ఆ అ ఆ..**

**శంకరా.. నాద శరీరాపరా..**

**వేద విహారా హరా.. జీవేశ్వరా!!**

**శంకరా.. శంకరా.. శంకరా..**